Follow: @ANNTELUGU

01-08-2025

ANN తెలుగు

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 237 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## ఉపరాష్ట్రపతి రేసులో లక్ష్మణ్

### అనూహ్యంగా తెరపైకి తెలంగాణ నేత

**హైదరాబాద్, మహా :**

తెలంగాణకు చెందిన ప్రముఖ బిజెపి నాయకుడు, ఉత్తరప్రదేశ్ నుండి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ను ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పరిశీలిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ ధన్ ఖడ్ రాజీనామా నాటినుండీ అనేకపేర్లు ప్రచారంలోకి రాగా, ఇపుడు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, పార్టీ పార్లమెంటరీ బోర్డులో కీలక సభ్యుడైన డాక్టర్ లక్ష్మణ్ రేసులో బలంగా నిలిచారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో పాటు పార్టీ ముఖ్యుల ముందు లక్ష్మణ్ ప్రస్తావన పలువురు కీలక నేతలు తీసుకువచ్చినట్లు సమాచారం. వెనుకబడిన తరగతులకు చెందిన బలమైన నాయకుడు లక్ష్మణ్ అభ్యర్థిత్వం కోసం ఇతర రాష్ట్రాల నేతల నుండి కూడా ఒత్తిడి ఉన్నట్లు తెలిసింది. బీసీ కులగణనతో పాటు బీసీ అంశాలు, కోటాపై ఎన్డీఏకు, రాహుల్ కు మధ్య తీవ్ర వాగ్యుద్ధాలు జరుగుతున్నాయి. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశం మండుతోంది. సౌత్ తో పాటు నార్త్ లోనూ ప్రభావం చూపగల, వ్యూహాత్మక బలహీనవర్గాల నాయకుడు డాక్టర్ లక్ష్మణ్. రాజ్యసభకు తగిన నాయకుడిని పార్టీ వెతుకుతుండగా, అర్హుల జాబితాలో లక్ష్మణ్ పేరును

వివరాలు 2లో

**టాప్ న్యూస్**

## కాంగ్రెస్ లో ఎవరూ చేరలే

- వారంతా బీఆర్ఎస్ లో ఉన్నామని చెబుతున్నారు
- తలసాని సబితకు మంత్రిపదవులు ఎలా ఇచ్చారు?
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు

03



## చారిత్రాత్మక తీర్పు

- స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలి
- సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02



## సుప్రీం తీర్పు మంచి పరిణామం

- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫిరాయింపులు ప్రోత్సహించాయి
- తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావు

03




SRI GOLD

TRUSTED GOLD BUYERS

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 99,820 |
| 22 క్యారెట్ | 91,500 |
| సిల్వర్ (కేజీ) | 1,16,000 |


## మనం కొట్టినం'





# అక్టోబర్ 31 డెడ్ లైన్

మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీం

అంతకుమించి సమయం తీసుకోవొద్దు

పది మంది ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ కు ఆదేశాలు

తాజా పరిణామాలపై పార్టీ ముఖ్యులతో సీఎం రేవంత్ చర్చలు

న్యాయనిపుణులతో చర్చిస్తా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

25మంది ఎమ్మెల్యేలను కొన్న కేటీఆర్ సత్య హరిశ్చంద్రుడా మంత్రి కోమటిరెడ్డి ఫైర్

తలసాని, సబితలకు మంత్రి పదవులు ఎలా ఇచ్చారు? కోమటిరెడ్డి

కోర్టు తీర్పును గౌరవిస్తాం ఉప ఎన్నికలు వస్తే మేమే గెలుస్తాం ఎంపీ చామల

కోర్టు తీర్పు నేపథ్యంలో ముఖ్యులతో కేసీఆర్ భేటీ



**ఢిల్లీ, హైదరాబాద్, మహా :**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తీర్పు వచ్చిన మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అంతకు మించి సమయం తీసుకోవద్దని సుప్రీం సూచించింది. అలాగే న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. 'ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డెడ్' అన్న సూత్రం వర్తించకూడదని పేర్కొంది. ఈ వ్యవహారంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. పార్టీ మారుతున్న ఎమ్మెల్యేల పట్ల పార్లమెంట్ చట్టం తీసుకురావాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. సుప్రీం ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తుందోనన్న ఉత్కంఠ నెలకొన్న సమయంలో అక్టోబర్

వివరాలు 2లో

# ఇక యాక్షన్ ప్లానే!

సర్కార్ చేతికి 'కాళేశ్వరం కమిషన్' నివేదిక

షీల్డ్ కవర్‌లో రిపోర్ట్ అందజేసిన జస్టిస్ పీసీ ఘోష్

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలపై 15 నెలల విచారణ

ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే చాన్స్



**హైదరాబాద్, మహా:**

కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ తన తుది నివేదిక సమర్పించింది. గురువారం బీఆర్కే భవన్‌కి వచ్చిన కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. షీల్డ్ కవర్‌లో రిపోర్ట్ ను అందజేశారు. రెండు డాక్యుమెంట్లను

వివరాలు 2లో

## ప్రభుత్వంలో ఉంటే పాదయాత్ర చేయొద్దా

### పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



**పరిగి :**

పాదయాత్రతో దేశాన్ని చదివిన ఘనత కాంగ్రెస్ పార్టీ దని, పాదయాత్ర చేయడం తమ నర నరాల్లో ఇముడుకుందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఏఐసీసీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్రలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశాన్ని సమూలంగా అర్థం చేసుకునేందుకే

వివరాలు 2లో


**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ | 81,337.95 |
| నిఫ్టీ | 24,821.10 |

**ఈరోజు చికెన్ ధరలు**

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 180 | 220 | 230 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

**ఈరోజు గుడ్డు ధరలు**

ఎన్ఈసీసీ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4 | 120 |

హోల్ సేల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4 | 120 |

రిటైల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.24 | 129.6 |


## ఆగస్ట్, సెప్టెంబర్‌లో వర్షాలే వర్షాలు



### సాధారణం కంటే ఎక్కువే

**హైదరాబాద్, మహా :**

నైరుతి రుతుపవనాల రెండో భాగంలో ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ గురువారం అంచనా వేసింది. తూర్పు భారతదేశంలోని ఈశాన్య పరిసర ప్రాంతాలు మినహా దేశంలోని అనేక ప్రాంతాలలో ఆగస్టులో సాధారణ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించింది. సెప్టెంబర్‌లో వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర మీడియాతో తెలిపారు. రుతుపవనాల మొదటి భాగంలో (జూన్, జూలై) దేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని,

వివరాలు 2లో



## వ్యవసాయ డైరీ రంగాల్లోకి అమెరికాకు నో ఎంట్రీ

### అందుకే.. బారత్ కు ట్రంప్ షాకులు

### ట్రంప్ సుంకాలపై విశ్లేషిస్తున్న పరిశ్రమ వర్గాలు

**హైదరాబాద్, మహా :**

అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు ఎంతైతే దిగుమతి సుంకాన్ని విధిస్తున్నాయో, తామూ అంతే సుంకాన్ని విధిస్తామని ట్రంప్ వాదిస్తున్నారు. విదేశాల నుంచి వచ్చే సరుకులపై భారత్ సగటున 17 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తోంది. ట్రంప్ రెండోసారి ప్రెసిడెంట్ కావడానికి

వివరాలు 2లో






# ప్రపంచ కంపెనీలకు హైదరాబాద్ నిలయం

జనవరిలోనే అమెరికా రూ.31,500 కోట్ల పెట్టుబడులు పెట్టింది

ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అమెరికా అగ్రగామి వ్యాపార భాగస్వామి

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా' ను ప్రారంభించిన మంత్రి



**హైదరాబాద్, మహా:**

ప్రభుత్వం వేసే ప్రతి అడుగు తెలంగాణ ప్రజల కోసమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయ ప్రాంగణంలో రూ. 1.5 కోట్లతో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) అత్యాధునిక వసతులతో నిర్మించిన 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్‌కు ప్రతిరోజూ 3వేల మందికి పైగా సందర్శకులు వస్తుంటారు.

వివరాలు 2లో



# ఉపరాష్ట్రపతి రేసులో లక్ష్మణ్

(మొదటి పేజీ తరువాయి)

కూడా చేర్చినట్లు సమాచారం. తెలంగాణ నుండి బండారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతిని చేయాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్టీకి అందించిన సేవలు, వ్యూహాత్మక నిర్ణయాలు, అడుగుల నేపథ్యంలో లక్ష్మణ్ కు అవకాశాలు మెరుగుపడుతున్నాయన్న చర్చ పార్టీలో ఉంది. ఓబీసీ జాతీయ నేత, తొలిసారి రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన డాక్టర్ కె. లక్ష్మణ్ ఈ ఉపరాష్ట్రపతి ఎంపిక కోసం సిద్ధం చేసిన ప్రాబబుల్స్ జాబితాలో ఉన్నారని ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ , రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ , కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా , కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ , బీహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ , బిజెపి సీనియర్ నాయకుడు ముక్తార్ అబ్బాస్ నఖ్వీ, రాధాక్రిష్ణన్ తదితరులు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.



# సుప్రీం తీర్పు మంచి పరిణామం

**హైదరాబాద్, మహా:**

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు తీర్పుపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును స్వాగతిస్తున్నామని, ఇది ఒక మంచి పరిణామమని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై కూడా రామచందర్ రావు స్పందించారు. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తుందో లేక జనాన్ని మోసం చేసే యాత్ర చేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటుందని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ లో ఎవరూ చేరలే

**హైదరాబాద్, మహా :**



పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్‌కు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఉప ఎన్నికలు వస్తే వందశాతం కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గతంలో 25 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిందని, కేటీఆర్ ఇప్పుడు సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఇతర పార్టీల నుండి గెలిచి వచ్చిన సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ రాజీనామా చేయకుండా బీఆర్ఎస్‌లో చేరితే మంత్రి పదవులు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. న్యాయస్థానాలపై నమ్మకం ఉందని, కోర్టు తీర్పు ఆధారంగానే ముందుకు వెళతామని స్పష్టం చేశారు. భట్టి విక్రమార్క సీఎల్పీగా ఉన్నప్పుడు సంతలో పశువులను కొన్నట్టు ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని మండిపడ్డారు. కానీ తాము ఆ విధంగా చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరూ చేరలేదని, వాళ్లంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారన్నారు.



# ఆగస్ట్, సెప్టెంబర్‌లో వర్షాలే వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని రాష్ట్రాలు ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు సంభవించాయని వెల్లడించారు. నైరుతి రుతుపవనాల రెండో భాగంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం ఉంటుందని అంచనా వేశారు. జూన్ 1 నుంచి జూలై 31 వరకు దేశంలో సాధారణం 445.8 మి.మీ. కాగా ఈసారి 474.3 మి.మీ. వర్షపాతం నమోదైందని తెలిపారు. దేశంలో 624 అతి భారీ వర్షపాత సంఘటనలు, 76 అతి భారీ వర్షపాత ఘటనలు నమోదయ్యాయని, ఇలా గత ఐదు సంవత్సరాల్లో అత్యల్ప గణాంకాలుగా చెప్పారు. "ఈశాన్య భారతదేశంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడం ఇది వరుసగా ఐదో సంవత్సరం. గత 30 సంవత్సరాల్లో ఈశాన్య రాష్ట్రాల్లో వర్షపాతం తగ్గుతున్న ధోరణి గమనిస్తున్నాం" అని ఆయన తెలిపారు.

# అక్టోబర్ 31 డెడ్ లైన్

(మొదటి పేజీ తరువాయి)



31 దాకా గడువు విధించడంతో స్పీకర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సుప్రీం తీర్పు పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ ముఖ్యులతో చర్చించారు.

**సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వివరాలు..**

'పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలి. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉంది. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారు.' అని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది.

'స్పీకర్ అలా వ్యవహరిస్తూనే రాజ్యాంగపరమైన రక్షణని పొందలేరు. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ నోటీసు జారీ చేయడం దురదృష్టకరం. 'ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డైడ్' అన్న సూత్రం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు' అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

**బీఆర్ఎస్, బీజేపీ పార్టీల పిటిషన్లు**

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద, జి.జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్ లు పిటిషన్లు దాఖలు చేశారు. బీజేపీ శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు వేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణ జరిగాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న అనంతరం ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది.

**ముఖ్యనేతలతో కేసీఆర్ సమావేశం**

ఎర్రవల్లిలోని నివాసంలో పార్టీ నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సమావేశమయ్యారు. మాజీ మంత్రులు కేటీ రామారావు , హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ అంశంపై నేతల మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

# ఇక యాక్షన్ ప్లానే!

(మొదటి పేజీ తరువాయి)



ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జాకు సమర్పించారు. తుది నివేదికపై రాహుల్ బొజ్జా మీడియాతో మాట్లాడారు. సీల్డ్ కవర్ లో నివేదిక అందిందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందజేస్తామని తెలిపారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుతుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ స్థాయిలో అక్రమాలు చోటు చేసుకున్నాయని భావిస్తూ తెలంగాణ సర్కార్ జ్యూడిషియల్ విచారణకు ఆదేశించింది. ప్రధానంగా మేడిగడ్డ బ్యారేజీలోని గేట్లు కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వీటన్నింటిపై విచారణ జరపాలని నిర్ణయించింది.

**15 నెలల పాటు విచారణ..**

2024 మార్చి 14న సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు విచారణ జరిపింది. ఇందులో భాగంగా ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన పలు అంశాలపై ఆరా తీసింది. హైదరాబాద్ కేంద్రం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరిపింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్ తో పాటు మంత్రులు హరీశ్ రావ్, ఈటల రాజేందర్ తో పాటు ఇరిగేషన్ శాఖలోని ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసింది. కేసీఆర్, హరీశ్ రావ్, ఈటల రాజేందర్ తో పాటు చాలా మంది అధికారులు విచారణకు హాజరయ్యారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు జవాబులిచ్చారు. విచారణలో భాగంగా 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు సంబంధించిన అనుమతులతో పాటు నిర్మాణ సంస్థ పనుల తీరుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించింది. క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలను కూడా పరిశీలించింది. విచారణకు చాలా సమయం పట్టడంతో... పలుమార్లు కమిషన్ గడువు కూడా పొడిగించారు. విచారణ ముగియటంతో జూలై 31వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తుది నివేదికను అందజేసింది. తుది నివేదికలో ఎలాంటి అంశాలను ప్రస్తావించారు..? లోపాలు ఎక్కడున్నాయి...? వీటికి ఎవరు బాధ్యులు వంటి పలు ప్రశ్నలపై కమిషన్ ఎలాంటి నివేదిక ఇచ్చిందనేది ఉత్కంఠగా మారింది. ప్రభుత్వానికి నివేదిక చేరటంతో దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయబోతుందనేది కూడా ఆసక్తికరంగా మారింది.



# ప్రభుత్వంలో ఉంటే పాదయాత్ర చేయొద్దా

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ భారతదేశ ప్రపంచ చరిత్ర పుటల్లోకి ఎక్కారన్నారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రజల్లో ఉండాలని, వారి సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా కృషి చేయాలని పాదయాత్రలకు స్వీకారం చుట్టారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అంచలంచెలుగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తా ముందుకు పోతు జనాదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీని చూసి బీఆర్ఎస్ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.

# ప్రపంచ కంపెనీలకు హైదరాబాద్ నిలయం

(మొదటి పేజీ తరువాయి)



వేచిచూసేందుకు సరైన సౌకర్యాలు లేక ఇక్కడికొచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మా దృష్టికొచ్చింది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, అవసరాలను గుర్తించి... అందుకు అనుగుణంగా అత్యాధునిక వసతులతో కూడిన వెయింటింగ్ ఏరియాను అందుబాటులోకి తీసుకొచ్చాం. కేవలం పారిశ్రామిక, సాంకేతిక రంగాలకే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు ఇది నిదర్శనం' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

**ఫలితంగా 30వేల కొత్త ఉద్యోగాలు..**

'తెలంగాణ - అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఈవీ రంగాల్లో అమెరికా మన రాష్ట్రానికి అగ్రగామి వ్యాపార భాగస్వామి. మన ఐటీ ఎగుమతుల్లో 38 శాతం ఉత్తర అమెరికాకు జరుగుతున్నాయి. గూగుల్, అమెజాన్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలకు హైదరాబాద్ నిలయంగా ఉంది. ఈ ఏడాది ఒక్క జనవరిలోనే అమెరికా కంపెనీలు మన రాష్ట్రంలో రూ. 31,500 కోట్ల పెట్టుబడులను పెట్టాయి. ఫలితంగా 30వేల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి' అని మంత్రి చెప్పారు. కొత్త వెయిటింగ్ ఏరియా ద్వారా అంతర్జాతీయ భాగస్వామ్యాలు కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు కూడా ఉపయోగపడతాయని మంత్రి అన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**భారత్ డెడ్ ఎకానమీ గురించి ప్రపంచమంతా తెలుసు మోదీ, ఆర్థికమంత్రికి తప్ప**

**ఢిల్లీ, మహా :**

భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. భారత ఆర్థిక వ్యవస్థ డెడ్ ఎకానమీగా మారిందని ప్రతి ఒక్కరికి తెలిసిపోయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి మినహా ప్రతి ఒక్కరికి ఈ విషయం తెలుసని ఎద్దేవా చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిజాన్ని చెప్పినందుకు సంతోషిస్తున్నానని తెలిపారు. భారత్ డెడ్ ఎకానమీగా మారిపోయిందని ప్రపంచం మొత్తానికి తెలుసని, కేవలం ఒక అదానీకి సాయం చేసేందుకు భారత ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని బీజేపీపై మండిపడ్డారు. "విదేశాంగ మంత్రి పార్లమెంట్‌లో మాట్లాడుతూ మనకు అద్భుతమైన విదేశాంగ విధానం ఉందని చెప్పారు. ఒకవైపు అమెరికా దూషిస్తుంది. మరోవైపు చైనా మన వెనుక పడుతుంది. మీరు ప్రపంచ వ్యాప్తంగా అఖిలపక్ష బృందాలను పంపినా ఒక్క దేశం కూడా పాకిస్థాన్ వైఖరిని ఖండించలేదు. అసలు మీరు దేశాన్ని ఎలా నడిపిస్తున్నారు? పరిస్థితి మొత్తం గందరగోళంగా ఉంది. ప్రధాని మోదీ తన ప్రసంగంలో ఎక్కడా ట్రంప్, చైనా పేరు ఎత్తలేదు. పహల్గాం ఉగ్రదాడికి కారణమైన పాకిస్థాన్ ఆర్మీ చీఫ్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి భోజనం చేసి భారీ విజయాన్ని సాధించామని అంటున్నారు." అని రాహుల్ మండిపడ్డారు.

# వ్యవసాయ డైరీ రంగాల్లోకి అమెరికాకు నో ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి)



ముందు వరకు, విదేశీ సరుకులపై అమెరికా సగటున 3.3 శాతమే దిగుమతి సుంకాన్ని విధించేది. సుంకాలు విధించడంలో ఉన్న ఈ గ్యాప్‌ను పూడ్చుకునేందుకు ప్రస్తుతం ట్రంప్ సర్కారు యత్నిస్తోంది. ఈక్రమంలోనే దిగుమతి సుంకాలు సరిసమాన స్థాయిలో ఉండేలా ప్రపంచ దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటున్నారు. ఈ అంశంపై తమతో సయోధ్య కుదుర్చుకోవాలని భావించే దేశాలకు ఆయన ఆగస్టు 1వ తేదీని డెడ్‌లైన్‌గా పెట్టారు. భారత్‌పై 25 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తామని, ఆ డెడ్‌లైన్ కంటే రెండు రోజులు ముందే ట్రంప్ ప్రకటించారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇప్పటికే భారత్, అమెరికాలు 5 విడతల్లో చర్చలు జరిపాయి. అయితే చాలా అంశాలపై ఇరుదేశాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. భారత్‌లోని వ్యవసాయ, డైరీ రంగాలలోకి తమ కంపెనీలకు తలుపులు తెరవాలని అమెరికా కోరుతోంది. అయితే అందుకు భారత్ ససేమిరా అంటోంది. దేశంలోని కోట్లాది మంది జీవనోపాధితో ముడిపడిన ఆ రెండు రంగాల్లోకి అమెరికా కంపెనీలకు ఎంట్రీ ఇవ్వలేమని భారత్ తేల్చి చెబుతోంది. తమ దేశంలో తయారయ్యే సెకండ్ హ్యాండ్ ఉత్పత్తులు, జన్యు మార్పులు చేసిన పశువుల దాణాను భారత్‌లోకి అనుమతించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. ఇందుకు కూడా భారత్ నో చెబుతోంది. డిజిటల్ ఉత్పత్తుల వాణిజ్యం, ప్రమాణాలపై అమెరికా రూపొందించిన ప్రమాణాలను పాటించాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి చేస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వ ప్రతినిధుల బృందం ఆగస్టు నెలలో భారత్‌లో పర్యటించి, వాణిజ్య ఒప్పందంపై మరోసారి చర్చలు జరపనుంది.




# భూములు కబ్జాకు గురైతే ఉపేక్షించే ప్రసక్తే లేదు

**హైదరాబాద్, మహా:**

రాష్ట్ర వ్యాప్తంగా భూముల పరిరక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వందల కోట్ల రూపాయల విలువ చేసే భూములు కబ్జాకు గురైన పక్షంలో ఎంత మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఆక్రమణలకు గురైన భూములను యుద్ధ ప్రాతిపదికన స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఆ భూముల చుట్టూ కంచె ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీటి పారుదల శాఖ భూముల పరిరక్షణలో భాగంగా గురువారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హైడ్రా, ఇరిగేషన్ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానంగా హైదరాబాద్ లోని గండిపేట, రాజేంద్రనగర్ పరిధిలో ఉన్న గండిపేట సమీపంలోని హిమాయత్ సాగర్, కిస్మత్ పురలతో పాటు రాజేంద్రనగర్ పరిధిలోని వాలంతరి, టి. జి. ఇ. ఆర్. ఎల్. కు చెందిన 426 30 ఎకరాలకు గాను 13131 ఎకరాలు కబ్జాకు గురైనట్లు గుర్తించామన్నారు. అందులో ఐ. టి. ఐ. ఆర్ ఆధీనంలో ఉన్న 81.26 ఎకరాల అంశం కోర్టు పరిధిలో ఉందన్నారు. 50.13 ఎకరాలు ఆక్రమణకు గురైందని ఆయన తెలిపారు.

**ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఏర్పడ్డా..**

ఈ ఆక్రమణలపై జిల్లా కోర్టులో 20 కేసులు పెండింగ్ లో ఉండగా హైకోర్టులో మరో 2 కేసులు నడుస్తున్నాయన్నారు. భూములను పరిరక్షించడంలో ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఏర్పడ్డా ఎదుర్కొనేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యేక సీనియర్ న్యాయవాదిని నియమించనున్నట్లు వెల్లడించారు. కోటానుకోట్ల విలువ చేసే భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గాను నీటిపారుదల శాఖ హైడ్రా, రెవెన్యూ, ఆర్ అండ్ ఆర్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నీటి పారుదల శాఖ భూములను సత్వరం గుర్తించాలని ఆయన నీటి పారుదల శాఖాధికారులకు సూచించారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హైడ్రా కమిషనర్ ఏ. వి రంగనాథ్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఇ. ఎన్. సి. అఫ్జల్ హుస్సేన్, ఇ. ఎన్. సి. అడ్మిన్ రమేష్ బాబు, వాలంతరి డైరెక్టర్ జనరల్ అనిత, హైడ్రా ఎస్. పి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఈ- ఆఫీస్' సర్వీస్ వచ్చేసింది..

- ఇకపై ఫైల్స్ త్వరగా, ఆలస్యం లేకుండా క్లియర్
- రాష్ట్రంలోని 30 పెద్ద దేవస్థానాల్లో ఈ- ఆఫీస్ సర్వీసులు
- ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా ఫైల్స్ క్లియర్ చేసే అవకాశం
- ష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడి



**హైదరాబాద్, మహా:**

తెలంగాణ సచివాలయంలో దేవాదాయ శాఖకు సంబంధించిన ప్రధాన కార్యాలయం కమిషనరేట్ లో ఈఆఫీస్ సర్వీసును రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ కొత్త విధానం ద్వారా దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో పెండింగ్ ఫైల్ వ్యవహారాలు వేగంగా, పారదర్శకంగా ముందుకు వెళ్ళనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఈ ఆఫీస్ వల్ల దేవాదాయ శాఖలో సంస్కరణలు జరుగుతాయని, ఇదొక గొప్ప ముందడుగు అని మంత్రి పేర్కొన్నారు. ఈఆఫీసు ద్వారా ఫైల్స్ త్వరగా, ఆలస్యం లేకుండా క్లియర్ చేయవచ్చన్నారు. డిజిటల్‌గా అన్నీ ట్రాక్ అవుతాయన్న కారణంగా సిబ్బంది మధ్య అపోహలు ఉండవన్నారు. అలాగే, ఫైల్స్ మాయం కావడం, తడిసిపోవడం, దొంగతనం లేదా అగ్ని ప్రమాదాల్లో నష్టం చెందడం లాంటి సమస్యలు ఉండవన్నారు. ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా ఫైల్స్ క్లియర్ చేసే అవకాశం ఉంటుందని వివరించారు.

**మధ్యవర్తుల జోక్యం చాలా తక్కువ..**

ఉన్నతాధికారులు, ఈ ఆఫీసు వల్ల వారి కార్యాలయాల్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం లేదన్నారు. అత్యవసర ఫైల్‌స్‌ను ప్రత్యేకంగా గుర్తించేందుకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. కొద్ది రోజుల్లో యాదగిరిగుట్ట టెంపుల్ సర్వీసులను కూడా డిజిటలైజ్ చేస్తామని, అనంతరం రాష్ట్రంలోని 30 పెద్ద దేవస్థానాల్లో ఈ ఆఫీసు సర్వీసులు వినియోగిస్తామన్నారు. దీంతోపాటు పీఏలు, సీసీలు లాంటి మధ్యవర్తుల జోక్యం చాలా తక్కువవుతుందని మంత్రి అన్నారు. ఈ ఆఫీస్ ప్రారంభోత్సవంలో భాగంగా మంత్రి కొండా సురేఖ మొదటి ఫైల్‌ను ఈఅప్లికేషన్ ద్వారా ఆమోదించి, ఒక కారుణ్య నియామక ప్రక్రియను పూర్తి చేశారు. నవీన్ కుమార్ అనే వ్యక్తికి తన తండ్రి మరణించగా దేవాదాయ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాన్ని మంత్రి మంజూరు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకటరావు, ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ రాఘవాచారి, టెక్నికల్ మేనేజర్ సవిత తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ విస్తరణ

**మహేశ్వరం, మహా:**



హైదరాబాద్‌కు సమీపంలో ప్రణాళిక చేస్తున్న 'ఫ్యూచర్ సిటీ' పరిధిని విస్తరించే దిశగా కీలక చర్చలు జరుగుతున్నాయి. మహేశ్వరం మండలంతో పాటు కందుకూరు మండలంలోని మిగిలిన గ్రామాలను ఈ భారీ ప్రాజెక్టులో విలీనం చేయాలని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్)లు మంత్రి శ్రీధర్ బాబు కు విజ్ఞప్తి చేశారు. మంత్రిని ఆయన నివాసంలో కలిసిన ఈ బృందం.. ప్రతిపాదన వివరాలను సమర్పించింది. దీనిపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఫార్మాసిటీ వివాదాలు పరిష్కారమైతే, ఫ్యూచర్ సిటీ, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు మరింత స్పష్టత లభిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోగానే, ఫ్యూచర్ సిటీ పనులు వేగంగా చేపడతామని మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. ఈ రకంగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత భవిష్యత్ అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడనున్నాయి.

# పేద విద్యార్థులను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం

**పాలేరు, మహా:**

పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదని, వారిని మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ సంకల్పమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం 18 నెలల్లోనే 470 కోట్ల రూపాయలు కేటాయింపు జరిగిందన్నారు. తన నియోజకవర్గంలో ఎన్నికల్లో నేను ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం నాకు గర్వంగా ఉందని చెప్పారు. గురువారం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. వాటిలో భాగంగా కూసుమంచి పాత జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ భవనాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసి ఈ ఏడాదిలోనే విద్యార్థులకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 76 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పేద పిల్లలకు ప్రయాణ సౌకర్యం లేక చదువులో వెనుకబడకూడదు. గతేడాది 8, 9, 10వ తరగతుల విద్యార్థినిలు అందరికీ సైకిళ్లు ఇచ్చాం.. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో చేరుతున్న విద్యార్థినిలకు కూడా సైకిళ్లు అందిస్తామని తెలిపారు. అలాగే లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.



**బీఆర్ఎస్ వల్లే దౌర్భాగ్య పరిస్థితి..**

పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ పథకాలను కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో కూడా పేదల కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని చెప్పారు. 'ప్రభుత్వ సహాయంతో పాటు అవసరమైతే నేను కూడా వ్యక్తిగతంగా సాయం అందించేందుకు పేద విద్యార్థులకు అండగా ఉంటాను. స్కూల్ అభివృద్ధి కోసం అవసరమైతే స్వయంగా నిధులు సమకూరుస్తాను. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివేలా నా వంతు కృషి చేస్తాను. గత ప్రభుత్వ పరిపాలన వల్లే రాష్ట్రానికి ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. ఇప్పుడు పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకుని, ప్రతి విద్యార్థిని సమాజంలో ఒక ఆభరణంగా తీర్చిదిద్దే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంది. ఏటీసీ(ఐటీఐ), స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి కొత్త శకాన్ని తీసుకువస్తాయి' అని అన్నారు.

# సీఎం చేతికి కాళేశ్వరం రిపోర్ట్

- నేడు అందజేయనున్న మంత్రి ఉత్తమ్, అధికారులు
- సీల్డ్ కవర్‌లో రిపోర్ట్ అందజేసిన జస్టిస్ పీసీ ఘోష్
- కేబినెట్ లో చర్చించి చర్యలపై నిర్ణయం
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలపై 15 నెలల విచారణ
- కేసీఆర్, హరీష్, ఈటల సహా అధికారుల విచారణ



**హైదరాబాద్, మహా:**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ తన తుది నివేదిక సమర్పించింది. గురువారం బీఆర్కే భవన్‌కి వచ్చిన కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. సీల్డ్ కవర్‌లో రిపోర్ట్ ను అందజేశారు. రెండు డాక్యుమెంట్లను ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జాకు సమర్పించారు. తుది నివేదికపై రాహుల్ బొజ్జా మీడియాతో మాట్లాడారు. సీల్డ్ కవర్ లో నివేదిక అందిందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందజేస్తామని తెలిపారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుతుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ స్థాయిలో అక్రమాలు చోటు చేసుకున్నాయని భావిస్తూ తెలంగాణ సర్కార్ జ్యూడిషియల్ విచారణకు ఆదేశించింది. ప్రధానంగా మేడిగడ్డ బ్యారేజీలోని గేట్లు కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వీటన్నింటిపై విచారణ జరపాలని నిర్ణయించింది. కమిషన్ నివేదికను సీఎస్, నీటిపారుదల శాఖ అధికారులు మంత్రి ఉత్తమ్ కు, అక్కడి నుండి ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్ లో చర్చించి.. చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

**15 నెలల పాటు విచారణ..**

2024 మార్చి 14న సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు విచారణ జరిపింది. ఇందులో భాగంగా ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన పలు అంశాలపై ఆరా తీసింది. హైదరాబాద్ కేంద్రం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరిపింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్ తో పాటు మంత్రులు హరీశ్ రావ్, ఈటల రాజేందర్ తో పాటు ఇరిగేషన్ శాఖలోని ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసింది. కేసీఆర్, హరీశ్ రావ్, ఈటల రాజేందర్ తో పాటు చాలా మంది అధికారులు విచారణకు హాజరయ్యారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు జవాబులిచ్చారు. విచారణలో భాగంగా 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన అనుమతులతో పాటు నిర్మాణ సంస్థ పనుల తీరుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించింది. క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలను కూడా పరిశీలించింది. విచారణకు చాలా సమయం పట్టడంతో... పలుమార్లు కమిషన్ గడువు కూడా పొడిగించారు. విచారణ ముగియటంతో జూలై 31వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తుది నివేదికను అందజేసింది. తుది నివేదికలో ఎలాంటి అంశాలను ప్రస్తావించారు..? లోపాలు ఎక్కడున్నాయి...? వీటికి ఎవరు బాధ్యులు వంటి పలు ప్రశ్నలపై కమిషన్ ఎలాంటి నివేదిక ఇచ్చిందనేది ఉత్కంఠగా మారింది. ప్రభుత్వానికి నివేదిక చేరటంతో దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయబోతుందనేది కూడా ఆసక్తికరంగా మారింది.



## ఉప ఎన్నిక ఎప్పుడొచ్చినా సిద్ధమే

**హైదరాబాద్, మహా:**

సుప్రీంకోర్టు తీరుపై స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. సుప్రీంకోర్టులో వచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాలి. సుప్రీంకోర్టు తీర్పు పూర్తి పాటవాన్ని చదవాల్సి ఉంది. స్పీకర్ కి మూడు నెలల సమయం ఇచ్చింది సుప్రీంకోర్టు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కూడా న్యాయ పరిధిలోనే నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నాం. ఇప్పుడప్పుడే ఉప ఎన్నికలు వస్తాయి అని కొందరు ఏదైతే ఊహించుకుంటున్నారు అలాంటిదేమీ ఉండకపోవచ్చు. స్పీకర్ నిర్ణయం తర్వాత.. జాతీయ ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఉప ఎన్నికల విషయంలో చాలా సమయం ఉంది. గతంలో టీఆర్ఎస్(ప్రస్తుత బీఆర్ఎస్) లోకి మారిన ఎమ్మెల్యేల కేసు సైతం సుప్రీంకోర్టులో ఇంకా కొనసాగుతోంది. స్పీకర్ నోటీసులకు ఇంకా మేము రిప్లై ఇవ్వలేదు సమయం కోరాం. వీటన్ని అన్ని పరిణామాల నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది.' అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు.

# మైనార్టీ శాఖకు మైనార్టీని మంత్రిని చేయాలి

**మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ**

**హైదరాబాద్, మహా :**

మైనార్టీలకు కేసీఆర్ డిప్యూటీ సీఎం పదవి ఇస్తే రేవంత్‌రెడ్డి ఒక్క మైనారిటీకి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని.. మైనార్టీ శాఖకు మైనార్టీని మంత్రిని చేయాలని మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని.. వాటిని రేవంత్‌రెడ్డి విస్మరించారని ఆరోపించారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని.. సబ్ ప్లాన్ తెస్తామని డిక్లరేషన్‌లో చెప్పి చేయలేదన్నారు. ఇమామ్, మౌజంలకు వేతనాలు పెంచుతామని చెప్పి పెంచలేదని పేర్కొన్నారు. ఇమాం, మౌజంలను ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అడుగుతూ వారిపై ఆంక్షలు పెడుతున్నారని అన్నారు. ఆదాయమే లేనప్పుడు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఎలా తెస్తారని ప్రశ్నించారు. మైనారిటీ గురుకులాల్లో సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ప్రీ, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చెయాలని డిమాండ్ చేశారు.



# ఉప ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధం

- మూడు నెలల్లో 10 నియోజకవర్గాల్లో బై పోల్స్
- గెలవడానికి గులాబీ సైన్యం సిద్ధంగా ఉండాలి
- పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ డిస్క్వాలిఫై చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, మహా:**

సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేయాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగం పట్టుకుని ప్రజాస్వామ్య విలువల మీద నీతులు చెప్పే రాహుల్ గాంధీ అనర్హత విషయంలో తాను చెప్పే మాటలకి కట్టుబడి ఉండాలని అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఇంకా విచారణ అవసరం లేదు. వెంటనే స్పీకర్ వారిని డిస్క్వాలిఫై చేయాలని చెప్పారు.10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం.. గెలవడానికి గులాబీ సైన్యం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతిమంగా సత్యం, ధర్మం గెలిచిందని సుప్రీంకోర్టు తీర్పుపై ఆయన స్పందించారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారత దేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని నిరూపించిన సుప్రీంకోర్టుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కోర్టులను తప్పుదోవ పట్టించాలన్న కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొని అంతిమంగా సత్యమే గెలిచిందన్నారు. గౌరవప్రద స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ చేసిన నీతిమాలిన, రాజ్యాంగ వ్యతిరేక ఫిరాయింపుల రాజకీయానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ లాంటిదన్నారు.

**తీర్పుని వెంటనే అమలు చేయాలి..**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసిన కేటీఆర్, ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రాహుల్ గాంధీ తన నిజాయితీ, నిబద్ధతను నిరూపించుకోవాలన్నారు. పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని పాంచ్ న్యాయ్ పేరుతో చెప్పిన రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతించాలన్నారు. పాంచ్ న్యాయ్ పేరుతో చెప్పిన నీతులను రాహుల్ గాంధీ ఆచరణలో చూపించాలని సవాల్ విసిరారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ,రాజ్యాంగానికి ధర్మకర్తగా నిలిచే గౌరవ సుప్రీంకోర్టు ఎత్తి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను అడ్డుకుని తన చిత్తశుద్ధిని చాటుకోవాలని కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రానికో నీతి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక నీతి, ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఒక నీతి అన్నట్టుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అవకాశవాద వైఖరిని ప్రశ్నించి తనకు వెన్నుముక ఉందని నిరూపించుకునే అవకాశం రాహుల్‌కు వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రజాస్వామిక సూక్తులను వల్లెవేస్తూ తిరిగితే సరిపోదన్న కేటీఆర్, తెలంగాణలో కాంగ్రెస్ అనుసరించిన నీతిమాలిన ఫిరాయింపులను తిరస్కరించాలని రాహుల్ గాంధీకి హితబోధ చేశారు. లేకుంటే చరిత్రహీనుడిగా రాహుల్ గాంధీ మిగిలిపోతాడని హెచ్చరించారు.

**ఈఉప ఎన్నికలకు పార్టీ సిద్ధం..**

ఫిరాయింపులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకొని రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీలు భారత రాజ్యాంగాన్ని మరింత కాలం అవహేళన చేయరని ఆశిస్తున్నట్టు తెలిపారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలపైన అనర్హత విధిస్తూ వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. దేశ ప్రజాస్వామిక చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయేలా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కోసం భారత రాష్ట్ర సమితి తరపున సమర్థవంతమైన వాదనలు వినిపించిన న్యాయవాద బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తరపున ఎన్నికైన 10 ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా.. కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాది కార్యకర్తలకు ధన్యవాదాలు చెప్పారు. 20 నెలల నుంచి రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అడ్డగోలు, అప్రజాస్వామిక, అవినీతి రాజకీయాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ పార్టీకి అండగా ఉన్న లక్షలాది మంది కార్యకర్తలు గొప్ప స్ఫూర్తిని చాటారని కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పుతో రానున్న మూడు నెలల్లో 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు వస్తాయని భావిస్తున్నామన్న కేటీఆర్, ఉప ఎన్నికలకు పార్టీ సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఉప ఎన్నికల్లో గెలుపు కోసం పని చేద్దామని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.


ANN SCHOOL OF JOURNALISM
(ONLINE)
ఆధునిక మీడియా
అవసరాలకు అనుగుణంగా
అనుభవజ్ఞులతో
ఆన్ లైన్ తరగతులు
DURATION
8 WEEKS
LANGUAGE
TELUGU
INTERNSHIP
OPPORTUNITY WITH
ANN TELUGU/
MAHAA PATRIKA
FOR ADMISSIONS CONTACT:
+91 99891 89875
WWW.ANNSCHOOLOFJOURNALISM.COM

## మహిళల భద్రత విషయంలో..
# ప్రభుత్వం రాజీ పడదు

■ సఖి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు, మేయర్



**హన్మకొండ మహా;** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 6వ డివిజన్ లోని లష్కర్ బజార్ లో నిర్మాణం చేసిన సఖి కేంద్రం ప్రారంభోత్సవానికిముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం సఖి కేంద్రాల ఏర్పాటును చేపట్టిందన్నారు. ఇక్కడ మహిళలకు మానసిక, శారీరక, న్యాయ సహాయం ఒకే చోట అందించ బడుతుందని మహిళలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అలాగే మహిళల హక్కులను కాపాడటానికి ఇది శక్తివంతమైన వేదిక అని తెలిపారు. కార్యక్రమం చివర్లో కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, సిబ్బందిని అభినందించారు. మహిళల కు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో రాజీ పడదని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో అన్ని విధాలుగా అనుకూల వాతావరణంలో ఏర్పాటు చేయడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

■ దేశ సంపద కార్పొరేట్ శక్తుల వద్దే కేంద్రీకృతం
■ సిపిఐ జిల్లా మహాసభలో జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి




**వరంగల్ మహా;** పెట్టుబడిదారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమని, యుద్ధోన్మాదులు ,మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరమని, కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వరంగల్ జిల్లా సిపిఐ మహాసభల రెండవ రోజు ఖీలా వరంగల్ మండల కేంద్రంలో జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అధికారం లోకి వచ్చిన తరువాత తలసరి ఆదాయం రెట్టింపు అయితే ప్రజల కొనుగోలు శక్తి ఎందుకు పెరగలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు రాలేదని, రైతుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఎందుకు కల్పించబడలేదని ప్రశ్నించారు. మోడీ పాలనలో సంపద అంతా కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం అయిందని, అందుకే పేదల బతుకులు మారలేదని అన్నారు. మోడీ అధికారంలోకి రాక ముందు కేవలం 50 లక్షల కోట్లు ఉన్న అప్పు నేడు 160 లక్షల కోట్లకు పెరిగిందని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని చెప్పారు. మోడీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించిన బిజెపి యుద్ధోన్మాదానికి తెరలేపిందని, మతోన్మాదులు, యుద్ధోన్మాదులతో దేశానికి ప్రమాదకరం అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం, భూస్వామ్యం, ఫాసిజం రాజ్యమేలుతున్నదని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో విప్లవ కారులను ఎన్ కౌంటర్ ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమ జీవుల పార్టీ సిపిఐ అన్నారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు. ఎన్నో పార్టీలు పుట్టి కనుమరుగు అయ్యాయని, ప్రజా ప్రయోజనాలకే నిలబడి ఉండడం వల్లనే అధికారం లేకున్నా కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పాటు నిలబడిందని అన్నారు. సిపిఐ ఆవిర్భవించి ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి వందేళ్లు కావస్తుందని, ఈ సందర్భంగా వందేళ్ల ముగింపు బహిరంగ సభను ఖమ్మంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వరంగల్ ను రెండవ రాజధానిగా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు అధ్యక్షవర్గంగా దండు లక్ష్మణ్, గుండె బద్రి, అక్కపల్లి రమేష్, ల్యాదల్ల శరత్, తోట చంద్రకళ వ్యవహరించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర నాయకులు టి. వెంకట్రాములు, సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, అదరి శ్రీనివాస్, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, ఎన్ ఎ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ లో ఈ-ఆఫీస్

ఫైల్స్ అన్ని ఇక ఆన్లైన్లోనే మంత్రి కొండా సురేఖ ట్వీట్



**వరంగల్ మహా;** దేవాదాయ శాఖకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇవాళ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా వేదికగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. ఇక నుంచి ఈఫైల్స్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. పారదర్శకంగా, మెరుగైన ఫలితాలు తెచ్చేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. దేవాదాయ శాఖలో ఇది విప్లవాత్మక మైన నిర్ణయం అని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన కార్యాలయం పూర్తిగా ఈఆఫీస్, ఫైల్స్ అన్నీ ఆన్లైన్లోనే ఉంటాయన్నారు. త్వరలో జిల్లా కార్యాలయాల్లోనూ అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

# ఖండాంతరాలు దాటిన ప్రేమ అందరినీ ఆకట్టుకున్న పెళ్లి



**వరంగల్ మహా;** ఇరుగుపొరుగు గ్రామాలు పట్టణాలు జిల్లాలు రాష్ట్రాలతో పాటు దేశాలు దాటి.. ప్రేమ వివాహాలు ఇటీవల జరుగుతున్నాయి. విద్య కోసం, ఉద్యోగ జీవనం కోసమో విదేశాలకు వెళుతున్న.. భారతీయ యువత.. అక్కడి.. అమ్మాయిలతో.. మనసును పంచుకుంటూ.. పెద్దలను ఒప్పించి.. మన స్వదేశంలో.. మన భారతీయ సంస్కృతి సాంప్రదాయ పద్ధతిలో అత్యంత ఘనంగా వివాహ వేడుకలు నిర్వహించు కుంటున్నారు.. ఈ కోవలో వరంగల్ పోచమ్మ మైదాన్ కు చెందిన డాక్టర్ అశోక్ సునీతల కుమారుడైన రితేష్ అమెరికాలోని పిట్స్ బర్గ్ చెందిన జూలీయాన్ అమ్మాయితో గురువారం వెంకటేశ్వర గార్డెన్లో ప్రేమ వివాహాన్ని బంధుమిత్రులు కుటుంబ సభ్యుల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. మన సాంప్రదాయాల ప్రకారం జరిగిన వివాహ తంతు అమెరికా అమ్మాయి కుటుంబ సభ్యుల తో పాటు విచ్చేసిన అందర్నీ ఆకట్టుకుంది.

# ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కాగా జరగాలి



**వరంగల్ మహా;** ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కాగా జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం నగర పరిధిలోని హన్మకొండ లోగల ఏసియన్ మాల్ ప్రాంతంలో గల రెండు పడకల గదుల సమూహాన్ని, వరంగల్ 35 వ డివిజన్ లోని పుప్పాల గుట్ట ప్రాంతంలో వాటర్ ట్యాంక్ ప్రాంతంలో శానిటేషన్ తోపాటు అండర్ డక్ట్ పార్క్ ప్రాంతాల్లో చింతల్ బ్రిడ్జి ప్రాంతంలో గల ప్రజా మరుగుదొడ్లను కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా మరుగుదొడ్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేలా చూడాలని,35 వ డివిజన్ పుప్పాలగుట్ట ప్రాంతం లో పర్యటించి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో సిబ్బంది ఫేస్ అటెండెన్స్ ను కమిషనర్ పరిశీలించారు. పారిశుద్ధ సిబ్బందితో ప్రత్యక్షం గా మాట్లాడిన కమిషనర్ క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణను నిర్వహించే తీరు తో పాటు భోజనం ఒక పూట సరిపోతుందా? రెండు పూటలు అందించాలా? అని అడిగి తెలుసుకున్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారా?అని అడిగి తెలుసుకున్నారు. ఇది ప్రాంతంలో అమృత పథకంలో భాగంగా నిర్మించిన పార్క్ ను అండర్ గ్రౌండ్ డక్ట్ ను కమిషనర్ పరిశీలించారు. శివనగర్ లో అసంపూర్తి గా నిర్మాణంలో ఉన్న డక్ట్ ను పరిశీలించిన కమిషనర్ వేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. బాలసముద్రం ప్రాంతంలో ఉన్న రెండు పడకల గదుల సమూహాన్ని పరిశీలించిన కమిషనర్ ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగిన బుషేష్ ను తొలగించాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి డి ఈ లు రాజ్ కుమార్ రంగారావు ఏ ఈ హబీబ్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత



**ఆమనగల్లు, మహా::** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు అన్నారు. పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి లో గురువారం కేశవులు పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను పరిశీలించారు. మొదట గా బేస్మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం రూ. లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని. కల్వకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్నట్లు కేశవులు తెలిపారు. నియోజకవర్గానికి అదనంగా మరో 1000 ఇందిరమ్మ ఇండ్లు త్వరలో మంజూరు కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు ఆయన వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తుందని కేశవులు చెప్పారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాదర్ ఖాద్రి, శ్రీను నాయక్, చంద్రయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల వ్యక్తితో 13 ఏళ్ల బాలికకు వివాహం



**షాద్ నగర్, మహా:** అభం శుభం తెలియని 13 ఏళ్ల బాలికకు బాల్య వివాహం చేసిన తల్లితో సహా మరో ముగ్గురిపై కేసు నమోదు చేసిన ఘటన నందిగామ మండల కేంద్రంలో చోటుచేసుకుంది, రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రానికి చెందిన 13 ఏళ్ల బాలిక స్థానిక ప్రభుత్వ పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువుతుంది. కాగా చేవెళ్ల మండలం, కందివాడ కు చెందిన శ్రీనివాస్ గౌడ్(40) తో మే 28న బాల్య వివాహం స్థానిక ఆలయంలో చేశారు. అప్పటినుంచి చిన్నారి తల్లి వద్దనే ఉంటుంది. ఇటీవల పాఠశాలకు వెళ్లిన బాలిక అత్తగారి ఇంటికి వెళ్లేందుకు ఇష్టం లేకపోవడంతో చదువుకుంటున్న పాఠశాల ఉపాధ్యాయులు లకు పెళ్లి విషయం చెప్పింది వాళ్ళు తహసిల్దార్ రాజేశ్వర్, ఇన్స్పెక్టర్ ప్రసాద్ లకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన అధికారులు. బాలికకు వివాహం చేసిన తల్లి స్రవంతితో సహా పెండ్లి కొడుకు శ్రీనివాస్ గౌడ్, పురోహితుడు ఆంజనేయులు, సంబంధం చూసిన వ్యక్తి పెంటయ్యపై కేసు నమోదు చేసి బాలికను ఐసీడీఎస్ అధికారుల సహకారంతో సఖి సెంటర్ కు తరలించారు.

# విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించాలి

■ బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి రామ్ రెడ్డి
■ ప్రభుత్వ పాఠశాలలకు గ్రీన్ వాల్ బోర్డుల పంపిణీ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని బూడిద రామ్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి, బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యాచారం, మంచాల, అబ్దుల్లాపూర్ మెట్టు, ఇబ్రహీంపట్నం మండలాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో సుమారు నాలుగు లక్షల విలువగల గ్రీన్ వాల్ బోర్డులను అందించడం జరిగింది. అనంతరం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... తాను చదివిన పాఠశాలకు తోచిన సాయం చేయాలనే సదుద్దేశంతో గ్రీన్ వాల్బోర్డులను అందించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి తమ ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, విద్య పట్ల శ్రద్ధవహించి ఉన్నతమైన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అవరోధించాలని, ఎప్పటికప్పుడు చాకచక్యంగా వ్యవహరిస్తూ, తమ భవిష్యత్తు ఒక మైలురాయిగా నిలిచేలా, భవిష్యత్తు నిర్దేశించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయ సిబ్బంది, బూడిద రామ్ రెడ్డి చేసినటువంటి సహాయానికి సత్కారం చేయడం జరిగింది.

# పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి ప్రత్యేకం

■ జిల్లా పౌర సంబంధాల అధికారి పీసీ వెంకటేశం
■ అవరోధం లేకుండా విధి నిర్వహణలో డ్రైవర్ ఈశ్వర్
■ ఘనంగా సన్మానించిన తోటి ఉద్యోగులు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పనిసరి అని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సి. వెంకటేశం అన్నారు. గురువారం కె. ఈశ్వర్ (డ్రైవరు) పదవి విరమణ సందర్భంగా, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం లో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించి, తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ... పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పనిసరని, తన 40 సంవత్సరముల ఉద్యోగ జీవితంలో ఎలాంటి అవరోధం లేకుండా వీధి నిర్వహించడం జరిగిందన్నారు. పదవీ విరమణ తర్వాత మీ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కొత్త అధ్యాయం మీకు ప్రశాంతతను, సంతోషాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాను. పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది, పలువురు సమాచార శాఖ రిటైర్డ్ ఉద్యోగులు, డ్రైవరు యూనియన్ వారు ప్రెసిడెంట్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ అనంత్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ లో లంబాడీలకు గుర్తింపు లేదు : దశరథ్ నాయక్



**ఆమనగల్లు, మహా:**కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఒక్క లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు.గురువారం లంబాడి విద్యార్థి సంఘాలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చాయి. ఈ సందర్భంలో ముందస్తుగా ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ తో పాటు, మాడ్గుల మండల కేంద్రంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జర్పులవిజయ్ కుమారి, తదితర నాయకులను కడ్తాల్ పోలీసులు అరెస్టు చేశారు. మాయ మాటలు చెప్పి లంబాడీల ఓట్లను దండుకున్న రేవంత్ రెడ్డి సర్కార్ లంబాడీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి కావాలని లంబాడీలకు అనుగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతామన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ఆమనగల్లు, మహా :** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు నూతన రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోస్ రవి ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డ్స్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే ఆయుధమే ఈ రేషన్ కార్డు,కేవలం ప్రభుత్వ పథకాల్లో ఒకటిగా కాకుండా, జీవితంలో భరోసా కలిగించే సాధనగా మారుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అర్హులకు నూతన రేషన్ కార్డ్ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, టౌన్ అధ్యక్షుడు భానుకిరణ్, ఎస్సీ సెల్ నాయకులు శ్రీకాంత్, కర్రోళ్ల రమేష్, గురిగళ్ళ రామకృష్ణ, సందీప్, శివ, మహేష్, నర్సింహా, శ్రీను మరియు తదితరులు ఉన్నారు.

# ఈనెల వర్షా ల వల్ల బొగ్గు ఉత్పత్తిలో వెనుక పడ్డం



**మందమర్రి, మహా :** జూలై మాసంలో అకాల వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి లక్ష సాధనలో వెనుక పడ్డమని మందమర్రి ఏరియా జిఎం జి దేవేందర్ వెల్లడించారు. గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో జూలై మాసం ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన జూలై మాసంలో ఏరియా లక్ష్యం 203000 కాగా 124920 టన్నులు సాధించి 78080 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడంలో వెనుక పడ్డామని తెలిపారు. ఏరియాలోని నాలుగు భూగర్భగనులు ఒక ఓసి ప్రాజెక్టు లో మొత్తం ఉత్పత్తి 62 శాతంగా నమోదయినట్లు వెల్లడించారు. కేకే అయిదు గని 100 శాతానికి పైగా ఉత్పత్తి సాధించి ముందు వరసలో నిలిచిందని గని అధికారులకు, సూపర్వైజర్ లకు కార్మికులకు యూనియన్ నాయకులను ఆయన అభినందించారు. ముఖ్యంగా భూగర్భ గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి విగాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడానికి గడిచిన నేలలో యూనియన్ నాయకులతో కలిసి పలువురు కార్మికులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఏరియాలోని వివిధ గనుల అధికారులు కార్మికుల గైర్హాజరు శాతాన్ని తగ్గించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, డి.వై.పి.ఎం సందీప్, సీనియర్ పి.ఓ రావికంటి సత్యనారాయణ సీనియర్ పి.ఓ బొంగోని శంకర్, మేనేజ్మెంట్ ట్రైని (ఐ.ఈ.డి) కే శ్యాం కుమార్ పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆసరా

■ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** వైద్య ఖర్చుల నిమిత్తం, సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆసరా అవుతుందని, పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మంచాల మండలానికి చెందిన, పలు గ్రామాల లబ్ధిదారులకు గురువారం క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, తుర్కయంజాల్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార సురేష్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రభుత్వం చేయూతనిస్తుంది

■ టెక్నాలజీతో పోటీపడాలి

■ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




**రాజేంద్రనగర్ మహా ;** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధి బాబుల్ రెడ్డి నగర్ లోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో సి ఎస్ ఎం ఫౌండేషన్ చైర్మన్ సాన్నెం శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి అభినందన సభను గురువారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జ్యోతి వెలిగించి సభను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యాలయాల్లోని విద్యార్థులకు సి ఎస్ ఎం ఫౌండేషన్ తరపున బహుమానాలు అందజేసి ప్రోత్సాఖాలు అందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తన కుమారులు పై ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు చేయూతనందిస్తూ తన కుమారులను విద్యార్థులలో చూసుకుంటున్న శ్రీనివాస్ గౌడ్ ని అభినందించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కాలంతో పోటీ పడాలన్నారు. కొత్త కొత్త పరికరాలు కనుగొంటూ కొత్త టెక్నాలజీతో పోటీపడాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అనేక ప్రోత్సాహకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందిస్తున్నామన్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు స్కాలర్షిప్లు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు లిమిటెడ్ గా ఉంటాయి ప్రైవేటు సెక్టార్లు ఆకాశమే హద్దుగా విద్యార్థులు కాలంతో పోటీ పడాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సి ఎస్ ఎం ఫౌండేషన్ వారు మరెన్నో చేయాలన్నారు. కార్యక్రమంలో మహేందర్ గురు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిక్కిన చిరుత



**రాజేంద్రనగర్ మహా ;** నార్సింగ్ లోని మంచిరేవులలో గత 15 రోజుల నుంచి చిరుత సంచరిస్తున్న విషయం తెలిసిందే హైటెక్ సిటీ సమీపంలో చిరుత రాత్రుల పూట సంచరించడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. చిరుత సంచరించడంతో స్థానికులు భయం గుప్పెట్లో ఉదయం ఆరు గంటల నుంచి తమ పనులు చేసుకుంటూ రాత్రి 8 గంటల లోపు ఇంటికి చేరుకునేవారు. ఇలా 12 రోజులుగా నార్సింగ్ మండలంలోని పలు గ్రామాలను కాలనీలలో భయపట్టిస్తూ తిరుగుతుంది.

గ్రేహౌండ్స్ లో చిరుత గత వారం రోజుల క్రితం కొందరికి కనిపించింది వెంటనే అడవి శాఖ అధికారులకు సమాచారం అందించారు. అప్పటి నుంచి సుమారు గత 15 రోజులుగా ఆపరేషన్ చిరుత పేరుతో అడవి శాఖ అధికారులు చిరుతను పట్టుకునేందుకు ట్రాఫింక్ సీసీ కెమెరాలు 14 పలు బోన్లు ఏర్పాటు చేశారు. గత ఐదు రోజుల నుంచి అటవీశాఖ అధికారులు టెక్ పార్కులో సీసీ కెమెరాలతో పాటు బోనులను ఏర్పాటు చేశారు గురువారం ఉదయం బోనులో చిరుత చిక్కడంతో అడవి శాఖ అధికారుల తో పాటు స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఆపరేషన్ చిరుత సక్సెస్ కావడంతో అడవి శాఖ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

అధికారులు చిరుత పులిని జూ పార్కు కు తరలించారు. రంగారెడ్డి డిస్ట్రిక్ట్ అడవి శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ చిరుత ఆపరేషన్ 15 రోజుల పాటు జరిగిందన్నారు. చిరుత టెక్ పార్క్ లోని బోనులో చిక్కడంతో జూ పార్క్ తరలించి చిరుత యొక్క పిక్నెస్ మరియు దాని ఆరోగ్య పరిస్థితిని బట్టి అమరావతి అడవులలో కానీ నల్లమల అడవుల్లో కానీ వదులుతామన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎఫ్ ఎస్ సి చైర్మన్ గోలి



**ఆమనగల్లు, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ్ కిషన్ రావు ను గురువారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.. హైదరాబాదులోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన గోలి శ్రీనివాసరెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఫుడ్ కమిషన్ వ్యవహారాలతో పాటు పలు విషయాలపై చర్చించినట్లు గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ గోవర్ధన్ జ్యోతి తదితరులు ఉన్నారు..

# శిక్షణ తరగతుల ను ప్రారంభించిన పి మురళీధర్ రావు




**వరంగల్ మహా;** భారతీయ జనతా పార్టీ తెలంగాణ మండల అధ్యక్షుల ప్రశ్నిక్షణ శిభిరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో మామునూరు లోని వాగ్దేవి ఇంజరింగ్ కళాశాల లో రెండు రోజులు మండల అధ్యక్షుల శిక్షణ తరగతులను జాతీయ నాయకులు పి మురళీధర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతుల్లో మొత్తం ఏడు కాలంశాలు జరుగుతాయని మొదటి కాలంశం పి మురళీధర్ రావు మోదీ సూపరిపాలన పేదల సుంక్షేమం కోసం తీసుకున్న ముఖ్య విధానాలు పై శిక్షణ ఇస్తారు. రెండవ కాలంశం ఎన్ రాంచందర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వీరు బిజెపి పార్టీ వికాసం, ఉద్యమల పై శిక్షణ ఇస్తారు. ఈ శిభిరం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డి, ఎం ధర్మారావు జాతీయ కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ విజయ రామారావు, వన్నాల శ్రీరాములు,ప్రశిక్షణ తరగతుల కన్వీనర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ రావు, క్రాంతికుమార్, కొండేటి శ్రీధర్, సంతోష్ రెడ్డి, కుసుమ సతీష్, రథనం సతీష్ షా, డాక్టర్ వి వెంకటరమణ, డాక్టర్ విజయ చందర్ రెడ్డి శిక్షణ తరగతులలో పాల్గొన్నారు.

# వీడిసి సభ్యులపై కేసు నమోదు చేస్తాం : సీఐ ఫణిందర్




**తలమడుగు మహా :** అక్రమంగా బెల్టు షాపులు మరియు తెల్లగల్లుబట్టిలు పెట్టించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ ఫణిందర్ అన్నారు. తలమడుగు మండలంలో చాలా గ్రామాలలో గ్రామ అభివృద్ధి కమిటీ పేరుపై గ్రామానికి పెద్దమనుషుల వ్యవహరిస్తూ గ్రామంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్రమంగా బెల్ట్ షాపులు, తెల్లగళ్ళు భట్టిలు ఇతర చెడు కార్యక్రమాలు చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారాలు ఉన్నాయని వారిపై త్వరలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇకముందు ఎవరైనా సరే గ్రామ అభివృద్ధి కమిటీ పేరుపై డబ్బులు వసూళ్లకు గాని ఇలాంటి చెడు కార్యక్రమాలు గ్రామంలో తలపెట్టిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని తలమడుగు పోలీస్ శాఖ తరపున హెచ్చరించారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి



**మంచిర్యాల, మహా :** ఇకనుండి శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. గురువారం రామగుండం సిపి కార్యాలయంలో మంచిర్యాల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసు ఉద్యోగులు పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం వివిధ హోదాలలో సమర్థవంతంగా ఎదురు నిర్వహించి నేడు పదవీ విరమణ పొందుతున్న అదనపు డిసిపి అడ్మిన్ సి రాజు 1991 సంవత్సరంలో పోలీసు శాఖలోకి ఆర్ఎస్ఐ గా వచ్చారని అన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో విధులు నిర్వహించి అంచలంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో సంఘ విద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్మిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించినట్లు స్పష్టం చేశారు. అలాగే ఎన్ నరేష్ బాబు ఇన్స్ పెక్టర్ 1983 సంవత్సరంలో పోలీసు డిపాట్టు మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి 42 సంవత్సరముల 2 నెలలు విధులను నిర్వహించి పదోన్నతి పొందారని ప్రశంసించారు. జే సమ్మయ్య ఆర్ఎస్ఐ ఇన్స్ పేక్టర్ ,1984 సంవత్సరంలో పోలీసు ఉద్యోగంలో కానిస్టేబుల్ గా చేరి 41 సంవత్సరముల 6 నెలలు కాలం పాటు విధులను నిర్వహించారని అన్నారు. గతంలో వీరు ముగ్గురు పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితులలో సంఘ విద్రోహశక్తులతో పోరాడి ప్రజలకు ప్రశాంత వాతావరణం కలగజేశారని కొనియాడారు. పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి భార్య, పిల్లలు ఇతర కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో దోహద పడిందని చెప్పారు. ఈరోజు పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, కొడుకులు, కూతుళ్లు, మనుమలు, మనమరాళ్లతో సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 13 బెటాలియన్ కమాండెంట్ మూర్తి , స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి , ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్ , ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, వామన మూర్తి , సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు నైపుణ్యం సాధించేందుకు

# డ్యూటీ మీట్‌లు దోహదపడుతాయి



**వరంగల్ మహా;** పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు గాను పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దొహదపడుతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పిటిసి మామూనూర్ వేదికగా ఏర్పాటు చేసిన రెండవ తెలంగాణా పోలీస్ డ్యూటీ మీట్‌ను తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష్ బిస్త, అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ తో కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. గురువారం నుండి మూడు రోజుల పాటు జరగనున్న తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్ లు, సిఐడి ఇంటలిజెన్స్, యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ వింగ్, జి.ఆర్.పి, ఐటీఅండ్‌టి, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకు పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్, కంప్యూటర్, డాగ్ స్క్వాడ్, ప్రొపెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా పోటీల్లో పాల్గోన్న పోలీస్ అధికారులు నిర్వహించిన అనంతరం క్రీడాలో ముఖ్య అతిథి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో పోటీల్లో పాల్గోన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించదగ్గ విషయమని మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరిచి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తూన్నా. మీరందరి పై నమ్మకం వుందని మీరందరు కఠినంగా సాధన చేస్తే తప్పక విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. తదనంతరం అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాతూ వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవ సారని, గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని, ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందని, ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణ పై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్‌కుమార్, షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, పిటిసి ప్రిన్స్‌పాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 4వ తేదీన చేయూత పింఛన్ల గర్జన సభ



**ఆదిలాబాద్, మహా :** వికలాంగులు, చేయూత పెన్షన్ల సన్నాహక గర్జన సభను ఆగస్టు 4న పట్టణంలోని రెవెన్యూ గార్డెన్లో నిర్వహించన్నుట్టు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రేం రాజ్ అన్నారు. గురువారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆగస్టు నాలుగున పట్టణంలో నిర్వహించే సభకు వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని ప్రేం రాజ్ తెలిపారు. సభకు దివ్యాంగులు, వింతువులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన పెన్షన్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్, వికలాగుల హక్కుల పోరాట సమితి నాయకులు షేక్ మహేబూబ్, కిషోర్, సొన్ కంబ్లె దేవిదాస్, కినక కిషన్, షకిల్, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద గురువారం దుగ్గొండి మండలం కేజీబీవీ హై స్కూల్లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును సందర్శించి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య రక్ష కార్డు లను కలెక్టర్ అందజేశారు. అనంతరం కేజీబీలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించి వంట గదిలో ఉన్న కూరగాయల్లో కుల్లిన క్యాబేజీని వార్డెన్ వంట మనిషికి చూపించి ఇలాంటి కూల్లిన కూరగాయలతో చేసిన వంట తింటే పిల్లలు అనారోగ్య పాలవుతారని మరలా ఇటువంటివి జరగకుండా చూడాలని, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని వారిని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో

# ప్రవేశాల కొరకు ఆహ్వానం



**మంచిర్యాల, మహా :** 202526 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో మొదటి తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేటలో ప్రతి జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. అభ్యర్థులు జిల్లా వాసులై 1 జూన్ 2018 నుండి 31 మే 2019 మధ్య జన్మించి ఉండాలని సూచించారు. దరఖాస్తుదారులకు జనన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా మీసేవ / మున్సిపల్ కార్పొరేషన్ / తహశిల్దార్ ద్వారా జారీ చేసింది ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన దరఖాస్తుదారులకు 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ, జనన ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఇతర ధృవపత్రాలతో ఆగస్టు 8 సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు సమర్పించాలని కోరారు. ఆగస్టు 10 నాడు నియామక కమిటీ ద్వారా లాటరీ పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం సరికాదు




**ఆదిలాబాద్, మహా :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుంటాల రాములు అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్న డిమాండ్ తో ఆగష్టు నాలుగున కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్న భోజన కార్మికుల పట్టణ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమస్యల సాధన కోసం చేపట్టవలసిన పోరాటాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుంటాల రాములు మాట్లాడుతూ... పెండింగ్ బిల్లుల కోసం రెండేళ్లుగా అధికారులు, ప్రభుత్వం చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం ఉండడం లేదన్నారు. రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా ఆగస్టు 4న కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికులు రిలే దీక్షలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మి, పుష్పలత, రాంబాయి, లక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపులపై సుప్రీం తీర్పును స్వాగతిస్తాం

**ఖమ్మం, మహా :** పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ 3 మాసాలలోగా నిర్ణయం తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వాగతించారు. సుప్రీంకోర్టు ఈరోజు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అత్యున్నత న్యాయస్థానం తీర్పును అనుసరిస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ చర్యలు తీసుకుంటారన్న ఆశాభావాన్ని ఎంపీ రవిచంద్ర వ్యక్తం చేశారు. ఒకపార్టీ బీఫారంపై గెలిచిన చట్టసభల ప్రతినిధులు ఇంకో పార్టీలోకి ఫిరాయించిన సందర్భాల్లో వారికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సంవత్సరాల పాటు నాన్చడాన్ని న్యాయమూర్తులు తప్పుబడుతూ,త్వరితగతిన నిర్ణయం తీసుకోవలసిందిగా ఆదేశాలివ్వడం ఆహ్వానించదగినదని ఎంపీ వద్దిరాజు అన్నారు.

# టోల్ భారం నుంచి ఉపశమనం..



ప్రతి నెల మాదిరిగానే ఆగస్టులోనూ ఆర్థిక అంశాల పరంగా కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఫాస్టాగ్ వార్షిక పాస్ రూపంలో ఈ నెల నుంచే యూజర్లకు టోల్ ఛార్జీల భారం తప్పనుంది. వీటితో పాటు యూపీఐ, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు రూల్స్, ఆర్‌బీఐ మానిటరీ పాలసీ భేటీ వంటి మరికొన్ని అంశాలు కూడా ఉన్నాయి. బ్యాంకులకు కూడా 10 రోజులు సెలవులు రానున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం..

**ఫాస్టాగ్ పాస్**

ఆగస్టు 15 నుంచి ప్రైవేటు వాహనదారులకు ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్రం గతంలో ప్రకటించింది. రూ.3 వేలు చెల్లిస్తే ఏడాదిలో 200 ట్రిప్పులు వరకు ఇది చెల్లుబాటు అవుతుంది. అంటే ఒక్కో టోల్ బూత్ వద్ద సగటున చెల్లించేది రూ.15 మాత్రమే.

**యూపీఐ రూల్స్**

ఆగస్టు 1 నుంచి యూపీఐ బ్యాలెన్స్ తనిఖీ రోజులో గరిష్ఠంగా 50 సార్లు మాత్రమే అనుమతిస్తారు. అయితే ఒక్కో యాప్‌లో 50 సార్లు చొప్పున వాడుకునే వెసులుబాటు ఉంది. అలాగే ఆటో పే లావాదేవీలు పీక్ అవర్స్‌లో (10am 1pm; 5pm 9.30 pm మధ్య) నిర్వహించడానికి వీల్లేదు. ట్రాన్సాక్షన్ స్టేటస్ చెక్ రోజులో మూడుసార్లకు మాత్రమే పరిమితం. పైగా ఒక్కో స్టేటస్ చెక్‌కు 90 సెకన్ల వ్యవధి ఉండాలి. ఇవేవీ పెద్దగా యూజర్‌పై ప్రభావం చూపించేవి కావు.

**ఎస్‌బీఐ కార్డ్ రూల్స్**

కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డులపై ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ప్రయోజనాన్ని ఆగస్టు 11 నుంచి తొలగించనున్నట్లు ఎస్‌బీఐ కార్డు ప్రకటించింది. ఎలైట్, ప్రీమియం, ప్లాటినమ్ వంటి క్రెడిట్ కార్డులు వాడుతున్న వారిపై ఈ ప్రభావం పడుతుంది. మరిన్ని వివరాలకు బ్యాంకు వెబ్‌సైట్ సందర్శించండి.

**మళ్లీ ఊరట?**

ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ ఆగస్టు 46 తేదీల్లో భేటీ కానుంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 100 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటులో కోత విధించిన రిజర్వ్ బ్యాంక్.. మరోసారి రేట్లు తగ్గిస్తే రుణాలు తీసుకున్న వారికి భారీ ఊరట అనే చెప్పాలి. ఆరో తేదీ బుధవారం ఎంపీసీ నిర్ణయాలు వెలువడనున్నాయి.

**బ్యాంకు సెలవులు ఇవే..**

ఆగస్టు నెలలో బ్యాంకులకు భారీగానే సెలవులు రానున్నాయి. ఈ నెలలో ఐదు ఆదివారాలు వస్తున్నాయి. దీనికి తోడు 2, 4 శనివారాలు ఎలానూ బ్యాంకులు పనిచేయవు. ఇవి కాకుండా స్వాతంత్ర్య దినోత్సవం (15), జన్మాష్టమి (16), వినాయక చవితి (27) సందర్భంగా మరో మూడు రోజులు బ్యాంకులు తెరుచుకోవు. అంటే ఆగస్టు నెలలో మొత్తంగా 10 రోజులు సెలవులు రానున్నాయన్నమాట.

## పేటీఎం, గూగుల్‌పేకు ఐసీఐసీఐ షాక్



యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. గల్లీ దుకాణాల దగ్గర్నుంచి మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు సిద్ధమైంది ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

## వణికించిన సునామీ



రష్యాను బుధవారం భారీ భూకంపం వణికించింది. రిక్టర్ స్కేల్‌పై 8.8 తీవ్రత నమోదైన ఈ భూకంపంవల్ల రష్యాతోపాటు అమెరికా, జపాన్, హవాయ్ దీవుల్లో సునామీ వచ్చింది. సముద్ర తీరంలో అలలు భారీ ఎత్తున ఎగసిపడ్డాయి. భూకంపం, సునామీ సమయాల్లో జనం భయంతో పరుగులు తీశారు. ప్రాణ, ఆస్తి నష్టంపై పూర్తి వివరాలింకా అందలేదు. అయితే రష్యా, జపాన్‌లలో కొంత మంది గాయపడ్డట్లు అధికారులు తెలిపారు. తీవ్రమైన గాయాలు కాదని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలను ఉపసంహరించినా.. మరికొన్ని చోట్ల 24 గంటల వరకూ కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సునామీతో పలు దేశాల్లోని తీర ప్రాంతాల్లో ఉండే లక్షల మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. అమెరికా, జపాన్, రష్యాల్లో పరిస్థితులు కుదుటపడ్డా బుధవారం సాయంత్రానికి చిలీ, క్యూబాలకు సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి.

**తొలుత భూకంపం**

రష్యా తూర్పు తీర ప్రాంతంలో ఉన్న కమ్చట్కా ద్వీపకల్పంలో స్థానిక కాలమానం ప్రకారం.. ఉదయం 11.24 గంటలకు భూకంపం సంభవించింది. తొలుత దీని తీవ్రతను 8.0గా నిర్ధారించిన జపాన్, అమెరికా భూకంప శాస్త్రవేత్తలు.. ఆ తరువాత 8.8గా పేర్కొన్నారు. 6.9 తీవ్రతతోపాటు పలుమార్లు భూమి కంపించింది. భూకంప కేంద్రం 1,80,000 జనాభా ఉన్న రష్యా నగరం పెట్రోపావ్‌లోవ్‌స్క్‌కు 119 కిలోమీటర్ల దూరంలో ఉంది. 20.7 కిలోమీటర్ల లోతున కేంద్రీకృతమైంది. భూకంపం కారణంగా క్లుచ్చేవ్స్కాయా సోప్కా అగ్ని పర్వతం నుంచి లావా ప్రవహిస్తోంది.

## రోహింగ్యాలు చొరబాటుదారులా?..



రోహింగ్యాలకు సంబంధించి భారత సర్వోన్నత న్యాయస్థానం మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. అసలు వాళ్లు శరణార్థులా, చొరబాటుదారులా అనేదే పెద్ద సమస్య.. తొలుత దీనిపై క్లారిటీ వస్తే ఇతర సమస్యలు తేలికగా పరిష్కారమవుతాయని పేర్కొంది. ఒకవేళ వాళ్లు చొరబాటుదారులైతే వారిని బహిష్కరిస్తున్నారా? అని ప్రశ్నించింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పలు పిటిషన్లను విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

''శరణార్థులా లేదా చొరబాటుదారులా అనేదే ప్రధాన సమస్య. శరణార్థులుగా ప్రకటించేందుకు వారు అర్హులు కాదా? అలా ఐతే, వారికి ఎలాంటి రక్షణలు, హక్కులు ఉంటాయి? ఇక రెండో అంశం.. శరణార్థులు కాకుంటే, అక్రమ వలసదారులైతే.. వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? చొరబాటుదారులను నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా? కోర్టులు ఎటువంటి షరతులు విధించవచ్చు? అని అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని, వారిని నిరవధికంగా అలా కొనసాగించలేరని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని తెలిపింది. ఇదే అంశంపై ఈ ఏడాది మే నెలలో విచారణ జరిపిన సుప్రీం కోర్టు .. దేశంలో ఉన్న రోహింగ్య శరణార్థులు విదేశీయులని తేలితే, భారత చట్టాల ప్రకారం వారిని తిరిగి పంపించాల్సిందేనని అభిప్రాయపడింది. యూఎన్‌హెచ్‌సీఆర్ జారీ చేసిన ఐడీ కార్డులు కూడా వారికి ఎటువంటి సాయం చేయకపోవచ్చంటూ అంతకుముందు ఇచ్చిన ఆదేశాలను గుర్తుచేసింది. ఇదిలాఉంటే, దేశంలో 12 రాష్ట్రాల్లో రోహింగ్యాలు నివసిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఢిల్లీ, తెలంగాణ, యూపీ, పశ్చిమ బెంగాల్, తమిళనాడుతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో వీరు ఉంటున్నప్పటికీ.. కచ్చితంగా ఎంత మంది ఉన్నారనే దానిపై స్పష్టత లేదని కేంద్ర హోంశాఖ గతంలో ఓసారి వెల్లడించింది.

## ట్రంప్ సుంకాల మోత..



భారత్ నుంచి వచ్చే అన్ని రకాల వస్తువులపై 25 శాతం పన్నులతోపాటు అదనంగా పెనాల్టీలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (Donald Trump) ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ (Piyush Goyal) పార్లమెంటు ఉభయ సభల్లో ప్రకటన చేశారు. సుంకాల ప్రభావాలపై అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించారు. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పదేళ్లలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా భారత్ పయనిస్తోందన్న అంశాన్ని గుర్తుచేశారు. ''ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాలపై కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. భారత్ ఉత్పత్తులపై 26 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9 నుంచి అమల్లోకి వచ్చేలా షెడ్యూల్ చేశారు. అనంతరం దాన్ని 90 రోజులపాటు తాత్కాలికంగా వాయిదా వేశారు. అప్పటివరకు 10 శాతం సుంకాలు విధించారు. ఆపై ఆగస్టు 1 వరకు పొడిగించారు. ఇరు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం' కోసం మార్చిలో చర్చలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ నవంబర్ నాటికి ఒప్పందం మొదటి దశను పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం'' అని పీయూష్ గోయల్ తెలిపారు. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా సుంకాలు విధిస్తామని భారత్ సహా పలు దేశాలను ఇటీవల పలుమార్లు అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఇదే కారణాన్ని చూపుతూ.. భారత్ ఉత్పత్తులపై 25శాతం సుంకంతోపాటు, పెనాల్టీలు కూడా విధించింది. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటని ట్రంప్ ఆరోపించారు. రష్యా నుంచి దిగుమతుల కారణంగా యూఎస్ పెనాల్టీలకు గురైన తొలి దేశం భారత్. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదని.. వారి ఆర్థిక వ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు.



# మృణాల్‌కు స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చిన 'డెకాయిట్' టీమ్

'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులను విశేషంగా అలరించిన నటి మృణాల్ ఠాకూర్ . అప్పటి నుంచి టాలీవుడ్ వారికి ఫేవరెట్ హీరోయిన్‌గా మారి పోయింది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఆమె ప్రస్తుతం అడివి శేష్ సరసన 'డెకాయిట్'లో నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ టీమ్ ఆమెకు ఓ స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఆగస్టు 1న మృణాల్ పుట్టినరోజు కావడంతో ఆమెకు ఈ మూవీ సెట్‌లో ప్రీబర్త్‌డే సెలబ్రేషన్స్ చేశారు. ఆమెకు తెలియకుండా కేక్ తీసుకొచ్చి టీమ్ సభ్యులంతా తలుపు కొట్టి సర్‌ప్రైజ్ చేశారు. దీనికి సం బం ధిం చి న వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. కేక్ కట్ చేసిన మృణాల్ టీమ్‌తో కలిసి డ్యాన్స్ చేశారు. 'హ్యాపీ బర్త్‌డే సరస్వతి' అంటూ అందరూ విష్ చేయడంతో ఈ సినిమాలో ఆమె పాత్ర పేరు సరస్వతి అని తెలుస్తోంది. షానీల్ డియో దర్శకత్వంలో 'డెకాయిట్... ఒక ప్రేమకథ' పేరుతో రానున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. వైవిధ్యమైన కథతో రూపొందుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంతో ఆయన టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తుండడం విశేషం. డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది.







# ఒకే కారులో సమంత, రాజ్..

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ తరచూ వెకేషన్స్‌కు కలిసి వెళ్తుండడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరుతోంది. తాజాగా ఈ స్టార్స్ మరోసారి మీడియా కంట పడ్డారు. ఒకే కారులో వెళ్తూ కనిపించడంతో ఫొటోగ్రాఫర్లు వీరిని క్లిక్‌మనిపించారు. ప్రస్తుతం ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. వీరిద్దరూ కలిసి ఓ రెస్టారెంట్‌కు డిన్నర్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. సమంత క్యాజువల్ వైట్ డ్రెస్‌లో నవ్వుతూ కనిపించారు. వీరిద్దరూ ఒకే కారులో ఇళ్లకు వెళ్లడంతో మరోసారి వీరి పేర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాజ్ డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆయా ప్రాజెక్ట్‌ల కోసం వర్క్ చేస్తున్న సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇటీవల వీరు వెకేషన్‌కు వెళ్లిన ఫొటోలు కూడా నెట్టింట షేర్ అయిన విషయం తెలిసిందే.

# మనం కొట్టినం'

## కింగ్డమ్'పై రష్మిక పోస్ట్ సినిమాకు పాజిటివ్ బజ్



**మహా**

విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబోలో వచ్చిన కింగ్డమ్ ప్రేక్షకుల ముందుకు రాగా, అంతటా పాజిటివ్ బజ్ ఏర్పడింది. చాలా రోజుల తర్వాత విజయ్ దేవరకొండకి ఈ సినిమా రూపంలో హిట్ వచ్చింది. ఈ కింగ్డమ్ సక్సెస్ పై నేషనల్ క్రష్ రష్మిక మందన్న సోషల్ మీడియా వేదికగా ఒక పోస్టు పెట్టారు. 'మనం కొట్టినం' అంటూ ఆమె ట్వీట్ చేశారు. "ఇది నీకు, నిన్ను ప్రేమించే వారందరికీ ఎంత ముఖ్యమో నాకు తెలుసు. 'మనం కొట్టినం'. కింగ్డమ్ సక్సెస్ అయింది" అని రష్మిక తన పోస్టులో రాసుకొచ్చారు. అయితే, ఈ ట్వీట్‌కు విజయ్ రిప్లై ఇచ్చారు. 'మనం కొట్టినం' అంటూ హార్ట్ సింబల్ పోస్ట్ చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com